www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 210 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 సోమవారం,అక్టోబర్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 210 | Rangareddy | Editor : Yela.Purushotham | 20 Monday,October,2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

## జిల్లా అనుబంధం

## రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న సీఎం సల్మాన్ ఖుర్షీద్‌కు సద్భావనా అవార్డు




హైదరాబాద్, అక్టోబర్ 19 (నగర నిజం): మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద సంస్మరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను నెలకొల్పడంలో ఆయన చూపిన దారిని తరతరాలు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు ముఖ్యమంత్రి సద్భావనా అవార్డును బహూకరించి సత్కరించారు. గడిచిన 35 ఏళ్లుగా సద్భావనా యాత్ర సంస్మరణను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న నిర్వాహకులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాలరావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బజరంగ్ కాంబ్లేకు "అబ్దుల్ కలాం అవార్డు"




హైదరాబాద్, అక్టోబర్ 19, (నగర నిజం): భారత మాజీ రాష్ట్రపతి, మహానుభావుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ అధినేత జి. కృష్ణ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక సేవలందిస్తున్న బజరంగ్ కాంబ్లేకు "అబ్దుల్ కలాం అవార్డు" లభించింది. మానసిక, శారీరక వికలాంగుల పిల్లలకు సేవలందించడానికి ఒక స్పెషల్ స్కూల్ స్థాపించి సమాజంలో వెలుగు నింపుతున్నందుకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. అవార్డు అందుకున్నందుకు బజరంగ్ కాంబ్లే హర్షం వ్యక్తం చేస్తూ, ఈ గౌరవం తన సేవలకు మరింత ప్రేరణగా ఉంటుందని తెలిపారు. ప్రతీ ఏడాది ప్రతిభావంతులను గుర్తించి సత్కరించడం తన ధ్యేయమని శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ అధినేత జి. కృష్ణ తెలిపారు.

## హయత్‌నగర్‌లో భూగర్బ డ్రైనేజ్ మరమ్మతులు పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, అక్టోబర్ 19, (నగర నిజం) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ మ్యాన్ హెూల్ మరమ్మతు పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా మ్యాన్ హెూల్ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని సంబంధిత జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు




ఎల్‌బీ నగర్, అక్టోబర్ 19, (నగర నిజం): బీ ఆర్ ఎస్ నాయకులు చెరుకు లింగం గౌడ్ జన్మదినాన్ని స్థానిక నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మాజీ ఎంపీటీసీ సరిత, నగేష్, అనంతల వెంకటేష్ గౌడ్, యాదగిరి గౌడ్, అశోక్ గౌడ్, రఘు, మౌలాలి, శివ, మైబు, శంకర్, పవన్ తదితరులు పాల్గొని చెరుకు లింగం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చెరుకు లింగం గౌడ్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, ప్రజల సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తారని పాల్గొన్న నాయకులు అభినందనలు తెలిపారు.

## సర్దార్@150 రాష్ట్ర స్థాయి కార్యశాలలో పాల్గొన్న బీజేవైఎం నాయకురాలు చాడా అనిత రెడ్డి




ఎల్ బీ నగర్, అక్టోబర్ 19 (నగర నిజం): బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన జరిగిన "సర్దార్@150" రాష్ట్ర స్థాయి కార్యశాలలో బీజేవైఎం నాయకురాలు చాడా అనిత రెడ్డి పాల్గొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఆయన దేశ ఐక్యతకు చేసిన సేవలను గుర్తుచేసే ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చాడా అనిత రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ చూపిన ఐక్యత మార్గం నేటి తరాలకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, అక్టోబర్ 19 (నగర నిజం): చార్మినార్ వద్ద ప్రసిద్ధ భాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు టీ.పి.సి.సి ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తను శాలువాతో సత్కరించారు.తరువాత మాట్లాడుతూ ఆయన అన్నారు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ ఆలయం వలననే హైదరాబాదు నగరాన్ని పూర్వం "భాగ్యనగరం"గా పిలిచేవారని చెబుతారు. భాగ్య లక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అభివృద్ధితో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్.కె బాలసైదా



నాగోల్/నగర నిజం : ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎస్. కె బాలసైదా అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి అందరికీ ఆయురారోగ్య , అష్టైశ్వర్యాలు ప్రసాదించి సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు... అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి, లక్ష్మీ కటాక్షం కలగాలని కోరారు. టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యధిక స్థాయిలో పేలే పటాసులు కాల్చకుండా పర్యావరణ పరిరక్షణ కొరకు వాయు కాలుష్యం ,శబ్ద కాలుష్యం కాకుండా తక్కువ స్థాయిలో పేలే టపాసులను కాల్చాలని విజ్ఞప్తి చేశారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ ఆదిత్య ప్రాపర్టీస్ ఎండి మామిడి రమేష్







నాగోల్/నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి అల్కాపూరిలోని శ్రీ ఆదిత్య ప్రాపర్టీస్ మేనేజింగ్ డైరెక్టర్ మామిడి రమేష్ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి అందరికీ సుఖశాంతులు అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యాలయంలో లక్ష్మీ పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 16 ఏళ్ల నుండి తక్కువ ధరల్లో ఖచ్చితత్వమైన స్థలాలను విక్రయిస్తున్నామని అన్నారు. మరిన్ని 9392570526 నెంబర్కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# ప్రజలందరికీ ' దీపావళి ' పండుగ శుభాకాంక్షలు

**పవిత్రమైన దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ రచయిత బోడ చంద్రప్రకాశ్**



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 ( నగరనిజం): : దీపావళి పండుగ ప్రతి ఇంటా పసిడి కాంతులు, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమ రచయిత బోడ చంద్రప్రకాష్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం ఆయన దీపావళి పండుగను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరీ జీవితాల్లో కష్టాలనే కారు చీకట్లు తోలిగిపోవాలని అన్నారు. ప్రతి ఇంటా శాంతి సౌఖ్యం సంపూర్ణంగా నిండాలని వారు ఆకాంక్షించారు. వయోభేదాలు మరచి చిన్నా పెద్దలందరూ ఆనందంగా జరుపుకునే పవిత్రమైన పండుగ దీపావళి అని అన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలతో ఇంటిల్లిపాది ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. దీపం వెలుగు చీకటిని పారద్రోలినట్టు ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో పరచుకునే దీపకాంతిలా ఏడాది పొడుగునా ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరియాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం సుఖ,సంతోషాలతో దేదీప్యమానంగా వెలిగిపోవాలని కోరారు. మనలో సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ వెలుగును పంచే దీపావళి పండుగను ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. బాణాసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# మంచాల మండల ప్రజలకు ' దీపావళి ' శుభాకాంక్షలు

**పవిత్రమైన దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి**

**బోడకొండ తాజా మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా**



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19 ( నగరనిజం): : దీపావళి పండుగ ప్రతి ఇంటా పసిడి కాంతులు, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని బోడకొండ తాజా మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం ఆయన దీపావళి పండుగను పురస్కరించుకొని మంచాల మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరీ జీవితాల్లో కష్టాలనే కారు చీకట్లు తోలిగిపోవాలని అన్నారు. ప్రతి ఇంటా శాంతి సౌఖ్యం సంపూర్ణంగా నిండాలని వారు ఆకాంక్షించారు. వయోభేదాలు మరచి చిన్నా పెద్దలందరూ ఆనందంగా జరుపుకునే పవిత్రమైన పండుగ దీపావళి అని అన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలతో ఇంటిల్లిపాది ఆనందంగా ఈ పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. దీపం వెలుగు చీకటిని పారద్రోలినట్టు ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో పరచుకునే దీపకాంతిలా ఏడాది పొడుగునా ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆనంద కాంతులు వెల్లివిరియాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం సుఖ,సంతోషాలతో దేదీప్యమానంగా వెలిగిపోవాలని కోరారు. మనలో సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ వెలుగును పంచే దీపావళి పండుగను ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. బాణాసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఓఆర్ఆర్‌లో బాణాసంచా లోడుతో వెళ్తున్న డీసీఎం లారీని ఢీకొని యువకుడు మృతి

అబ్దుల్లాపూర్ మెట్,అక్టోబర్ 19 (నగర నిజం):సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్నూర్ గ్రామానికి చెందిన చితలూరి వెంకన్న కుమారుడు గణేశ్ (23) ఓఆర్ఆర్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు.వివరాల ప్రకారం, గణేశ్ గత నాలుగు నెలలుగా ఎల్బీ నగర్‌లోని దుర్గా ఫైర్‌వర్క్స్ షాపులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 18వ తేదీన పనిలో భాగంగా ఆయన డీసీఎం వాహనం (నంబర్ ఏపీ–29–టీఏ–0612)లో బాణాసంచా సామాగ్రిని లోడ్ చేసి, డ్రైవర్ రమేష్, కార్మికులు సతీష్, సందీప్, మహేష్‌లతో కలిసి ఘట్కేసర్ వైపుకు బయలుదేరాడు.సరుకు దిగించిన అనంతరం మళ్ళీ మహేశ్వరం గోదాంలోకి తిరుగు ప్రయాణంలో ఉన్నప్పుడు, ఓఆర్ఆర్‌లోని 94/400 కిలోమీటర్ వద్ద ముందుగా నిలిపిన లారీ (కేఏ–01–ఏఎమ్–6869)ను డ్రైవర్ ఎటువంటి సూచనలూ లేకుండా నిలిపివేయడంతో, డీసీఎం ఆ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గణేశ్ తలకు తీవ్రమైన గాయాలవల్ల అక్కడికక్కడే మృతి చెందగా, సందీప్, సతీష్ గాయపడ్డారు.మృతదేహాన్ని పోలీసులు ఉస్మానియా మార్చ్యురీకి తరలించగా, ఘటనపై కేసు నమోదు చేసి అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బృందావన్ మీడోస్ కాలనీ అభివృద్ధికి చర్యలు - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



బి.యన్.రెడ్డి నగర్, 20 అక్టోబర్ 2025 (నగర నిజం):బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మీడోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయిన సందర్భంగా కాలనీ ప్రతినిధులు స్థానిక జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని కార్యాలయంలో కలుసుకున్నారు. కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, సమస్యలను పరిష్కరించాలంటూ వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి అవసరమైన పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శశికాంత్, ఉపాధ్యక్షుడు జగన్మోహన్ చారి, ప్రధాన కార్యదర్శి వేణు, ట్రెజరర్ రవితేజ, జాయింట్ సెక్రటరీ రాజు, కార్యవర్గ సభ్యులు అరుణ్, రఘుమా రెడ్డి, సహదేవ్ త్రిపాఠి, సౌభాగ్యనగర్ కాలనీకి చెందిన నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి.సరోజ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 నగర నిజం : జిల్లా వ్యాప్తంగా దీపావళి సంబరాలు జరుపుకుంటున్న జిల్లా ప్రజలందరికీ వికారాబాద్ జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి సరోజ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా నేడు జరుపుకునే ఈ వెలుగుల పండుగను జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ బి సరోజ ఆకాంక్షించారు. ఈ దీపావళి పండుగ దీపాల కాంతులతో ప్రతి ఇంట సుఖ సంతోషాలతో వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజల జీవితాలలో చీకట్లు తొలగిపోయి వెలుగులు నింపాలని ఆమె కోరారు. ఈ దీపావళి పండుగ ప్రతి కుటుంబంలో కొత్త వెలుగులు తీసుకురావాలి సరోజ పేర్కొన్నారు. దీపాల కాంతులతో ప్రతి ఇంట సుఖసంతోషాలు వెల్లువిరియాలని బి సరోజ కోరుకున్నారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్న పెద్ద ప్రతి ఒక్కరు ఆనందంగా దీపావళి జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆమె జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## హయత్‌నగర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యం.యాదగిరి



హయత్‌నగర్, అక్టోబర్ 19 నగర నిజం : రాష్ట్రవ్యాప్తంగా దీపావళి సంబరాలు జరుపుకుంటున్న ప్రజలందరికీ హయత్‌నగర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ యం.యాదగిరి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా నేడు జరుపుకునే ఈ వెలుగుల పండుగను ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని యం.యాదగిరి ఆకాంక్షించారు. ఈ దీపావళి పండుగ దీపాల కాంతులతో ప్రతి ఇంట సుఖ సంతోషాలతో వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజల జీవితాలలో చీకట్లు తొలగిపోయి వెలుగులు నింపాలని ఆయన కోరారు. ఈ దీపావళి పండుగ ప్రతి కుటుంబంలో కొత్త వెలుగులు తీసుకురావాలిని, దీపాల కాంతులతో ప్రతి ఇంట సుఖసంతోషాలు వెల్లువిరియాలని,పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్న పెద్ద ప్రతి ఒక్కరు ఆనందంగా దీపావళి జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు యం.యాదగిరి విజ్ఞప్తి చేశారు.

# ఎంపీ అప్పలనాయుడు సన్మానించిన బి.యన్ రెడ్డి డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి గద్దె విజయ్ నేత



బి.యన్ రెడ్డి నగర్, 19 అక్టోబర్ 2025 (నగర నిజం):తెలంగాణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సామాజికవేత్త, బి.యన్ రెడ్డి డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి గద్దె విజయ్ నేత ఎంపీ విజయనగరం అప్పలనాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకొని పార్టీ సిబ్బందికి దీపావళి చిరు కానుకలను ఎంపీ అప్పలనాయుడు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు, కిరణ్, వెంకట్, రమేష్, భాష తదితరులు పాల్గొన్నారు.

